# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

జిల్లా ఎస్పీ. డీవీ శ్రీనివాస్ రావు



4




# సీఎంఆర్ డెలివరీలో మిల్లర్లు నిర్లక్ష్యం వీడాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్

4

తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, డిసెంబర్ 06, 2025 | సంపుటి-1 సంచిక-353 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily




# ఎవరి ధీమా వారిదే



- సర్పంచ్ స్థానాల్లో పాగాకు పార్టీల తహతహ
- మద్దతుదారులను గెలిపించుకునేందుకు వ్యూహాలు
- ఆసక్తికరంగా మారుతున్న పంచాయతీ పోరు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలపైనే కాంగ్రెస్ ఆశలు
- బీసీ ఓట్లపై ప్రతిపక్షాల గురి
- 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మాట తప్పిందని ప్రతిపక్షాల ప్రచారం
- కాంగ్రెస్ కు సవాల్.. బీఆర్ఎస్ కు జీవన్మరణం

3

పంచాయతీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు గెలుపు సవాల్ గా మారింది. పార్టీలకతీతంగా జరిగే పల్లె పోరులో పార్టీ జెండా ఎగురవేయాలని తహతహలాడుతున్నాయి. తమ పార్టీ మద్దతుదారులను గ్రామాల్లో బరిలో దించారు. ప్రజల్లో పలుకుబడి, ఆర్థిక స్థోమత ఉన్న అభ్యర్థులను నిల బెట్టారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి నినాదంగా పల్లెల్లో పాగా వేసేందుకు అధికార కాంగ్రెస్ పావులు కదు పుతుండగా, బీసీ జెండానే ఎజెండాగా ప్రతిపక్షాలు పల్లెపో రులో కాంగ్రెస్ ను ఢీకొనేందుకు సిద్ధమయ్యాయి. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, పార్టీ పునాదులను పటిష్టం చేసుకునే దిశగా అన్ని పార్టీలు ఈ పంచాయితీ ఎన్నికలను సవాల్ గా తీసుకుంటున్నాయి.

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)



2

# మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు

గజమాలతో మంత్రికి సన్మానించిన చిట్టిబాబు

# హిల్ట్ పాలసీతో 2708 ఎకరాలకు ఎసరు

పటాన్ చెరు పారిశ్రామిక వాడలో భూముల పై అధికార పార్టీ కన్ను



ఫైల్ ఫొటోలు



5

హిల్ట్ పాలసీ పేరుతో పటాన్‌చెరు ప్రాంతంలో 1,188 ఎకరాలు, పాశ మైలారం పారిశ్రామిక వాడలో 1,495 ఎకరాలు కలిపి మొత్తం 2,708 ఎకరాల పారిశ్రామిక భూములను హిల్ట్ పేరిట ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగించాలనే ప్రయత్నాలు ప్రారంభం చేశారు. అధికార పార్టీ ఇందు కోసం ప్రతి పాదన లు కూడా సిద్ధం చేస్తోంది. ఈ ప్రయత్నాన్ని బీఆర్ఎస్ నాయకులు నిన్న తమ నిరసన ద్వారా ప్రభుత్వానికి ప్రజలకు తెలియ జేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా హిల్ట్ పాలసీని తెచ్చిందని, వారు ఆరోపిస్తున్నారు. ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద రియల్ ఎస్టేట్ కుంభకోణం అని పేర్కొన్నారు. పటాన్‌చెరు – పాశమైలారం పరిశ్రమలను తరలిస్తే వేలాది మంది కార్మికులు నిరుద్యోగులు అయ్యే అవ కాశాలు ఉన్నాయి. కాలుష్య రహిత పరిశ్రమల పైనా బలవం తపు తరలింపు లకు ప్రభుత్వం సిద్ధమవు తోందని వారు విమ ర్శించారు. ఈ హిల్ట్ పాలసీ తో వేలాది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం కూడా లేక పోలేదు.

కె.వి.రవీందర్
(పటాన్చెరు-సిరిన్యూస్)



# మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు

## *గజమాలతో మంత్రికి సన్మానించిన చిట్టిబాబు*

**అందోల్ డిసెంబర్ 5 (సిరిన్యూస్) :**మంత్రి దామోదర్ రాజనర్సింహా జన్మదినాన్ని పురస్కరించు కొని జోగిపేటలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిపారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా జన్మదిన సందర్భంగా మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాడు. అంతే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి కార్యకర్తలు జన్మదిన వేడుకలకు తండోప తండాలుగా తరలివచ్చి వారి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేలాదిగా అభిమానులు తరలివచ్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహా ఓపికగా అభిమానులను కలిశారు.వారితో కలసి సంబరాలు కేకులను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, తన పుట్టిన సందర్భంగా అందోల్ ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కేజీబీవీ, నర్సింగ్ విద్యార్థినీలతో కలసి కేకు కట్ చేశారు. విధ్యార్థినిలతో కలసి భోజనం చేశారు.మంత్రి దామోదర్ రాజనర్సింహా స్వయంగా విద్యార్థినులకు భోజనం వడ్డించారు.బాలాజీ హాస్పిటల్ వారి అద్వర్యం లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను , బ్లడ్ డొనేషన్ క్యాంపు లను ప్రారంభించారు. పర్యటనలో భాగంగా కార్యకర్తలు , అభిమానులు జోగిపేట లోని శ్రీరామ గార్డెన్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహా జన్మదిన వేడుకల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా బాలాజీ హాస్పిటల్ వారి అద్వర్యం లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను , బ్లడ్ డొనేషన్ క్యాంపు లను ప్రారంభించారు.అనంతరం దివ్యాంగులకు ట్రై సైకిల్స్ ను పంపిణి చేసారు.తరలివచ్చిన వేలాది మంది అభిమానులు మంత్రి దామోదర్ రాజనర్సింహాని గజమాలతో సత్కరించారు. భారీ బర్త్డే కేక్ ను తరలివచ్చిన అభిమానుల సమక్షం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా కట్ చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ పుట్టినరోజుకు తరలివచ్చిన అభిమానులు ఒక్కొక్కరు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ ఎమ్మెల్యేసంజీవ రెడ్డి ,రాష్ట్ర చైర్మన్ గిరిధర్ రెడ్డి , మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మెదక్,సంగారెడ్డి జిల్లాల గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు సుహాసిని రెడ్డి , అంజయ్య , మార్కెట్ కమిటీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి , ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్ , మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ డాకూరి శంకర్, మాజీ కౌన్సిలర్ నాని, మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్ , మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ తోట్ల మమత రామకృష్ణ ,మాజీ కౌన్సిలర్ పట్లోల్ల ప్రవీణ్ , మాజీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, జగన్మోహన్ రెడ్డి, కొప్పుల లక్ష్మి శేషా రెడ్డి , జిల్లా సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ , మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుం యాదయ్య , ఆత్మ కమిటీ డైరెకర్ చిట్యాల మధు , ఆత్మ కమిటీ డైరెక్టర్ రొయ్యల శ్రీనివాస్,అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు , అభిమానులు పాల్గొన్నారు.








# ఎవరి ధీమా వారిదే

- సర్పంచ్ స్థానాల్లో పాగాకు పార్టీల తహతహ
- మద్దతుదారులను గెలిపించుకునేందుకు వ్యూహాలు
- ఆసక్తికరంగా మారుతున్న పంచాయతీ పోరు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలపైనే కాంగ్రెస్ ఆశలు
- బీసీ ఓట్లపై ప్రతిపక్షాల గురి
- 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మాట తప్పిందని ప్రతిపక్షాల ప్రచారం
- కాంగ్రెస్ కు సవాల్.. బీఆర్ఎస్ కు జీవన్మరణం

**పంచాయతీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు గెలుపు సవాల్ గా మారింది. పార్టీలకతీతంగా జరిగే పల్లె పోరులో పార్టీ జెండా ఎగురవేయాలని తహతహలాడుతున్నాయి. తమ పార్టీ మద్దతుదారులను గ్రామాల్లో బరిలో దించారు. ప్రజల్లో పలుకుబడి, ఆర్థిక స్థోమత ఉన్న అభ్యర్థులను నిలబెట్టారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి నినాదంగా పల్లెల్లో పాగా వేసేందుకు అధికార కాంగ్రెస్ పావులు కదుపుతుండగా, బీసీ జెండానే ఎజెండాగా ప్రతిపక్షాలు పల్లెపోరులో కాంగ్రెస్ ను ఢీకొనేందుకు సిద్ధమయ్యాయి. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, పార్టీ పునాదులను పటిష్టం చేసుకునే దిశగా అన్ని పార్టీలు ఈ పంచాయితీ ఎన్నికలను సవాల్ గా తీసుకుంటున్నాయి.**

**మెదక్ ప్రతినిధి:నవంబర్05(సిరి న్యూస్):** పంచాయతీ ఎన్నికల్లో గెలుపు ప్రధాన పార్టీలకు సవాల్ గా మారింది. పార్టీలకతీతంగా జరుగుతున్న పల్లె పోరులో పార్టీ జెండా ఎగురవేయాలని తహతహలాడుతున్నాయి. ప్రజల్లో పలుకుబడి, ఆర్థిక స్థోమత ఉన్న అభ్య ర్థుల కోసం వెతుకుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి నినాదంగా పల్లెల్లో పాగా వేసేందుకు అధికార కాంగ్రెస్ పావులు కదుపుతుండగా, బీసీ జెండానే ఎజెండాగా ప్రతిపక్షాలు పల్లె పోరులో కాంగ్రెస్ ను ఢీ కొడుతున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, పార్టీ పునాదులను పటిష్టం చేసుకునే దిశగా అన్ని పార్టీలు ఈ ఎన్నికలను అన్ని పార్టీలు సవాల్ గా తీసుకున్నాయి. పంచాయతీ ఎన్నికలు పార్టీలకతీతంగా జరుగుతున్నాయి. పార్టీ గుర్తులు, రాజకీయ హామీలు లేకుండా.. సర్పంచ్, వార్డు స్థానాలకు అభ్యర్థులు పోటీలో నిలబడ్డారు. అయితే పల్లెపోరులో పైచేయి సాధించేందుకు ఆయా పార్టీల నేతలు తమ మద్దతుదారులను బరిలో దించారు. గత సర్పంచ్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో మెజార్టీ స్థానాలను ఆప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఏ పార్టీ మద్దతు లేకుండా స్వతంత్రంగా గెలిచిన సర్పంచ్ లు కూడా అభివృద్ధి కోసం గులాబీ పార్టీలోకి చేరారు. ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ కంటే ఎక్కువ నియోజక వర్గాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నారు.కానీ ప్రభుత్వం మాత్రం కాంగ్రెస్ ది ఉంది. దీంతో మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహాలను అమలు చేస్తుంది.పోటీ ఎక్కువగా ఉన్న గ్రామాల్లో పోటీ దారుల మధ్య రాజీ కుదుర్చే ప్రయత్నాలు చేశారు. సర్పంచ్ పదవి పోటీ నుంచి తప్పుకుంటే ఎంపీటీసీకి అవకాశం ఇస్తామని కొన్ని చోట్ల హామీలు ఇచ్చారు.మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థులకు దీటుగా బీఆర్ఎస్ కూడా ఆర్థికంగా బలమైన నేతలను, పార్టీకి నమ్మకంగా ఉన్నవారిని గుర్తించి టికెట్స్ ను ఇచ్చారు.ఎమ్మెల్యే లు, బిఆర్ఎస్, కాంగ్రెస్ ఇంచార్జీలు మండలాల వారీగా సమావేశాలు నిర్వహించి, అభ్యర్థులను ఎంపిక చేశారు. అయితే బీజేపీ స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నప్పటికీ నేతల మధ్య సమన్వయం లేదనే టాక్. పోటీ చేసే అభ్యర్థులఎంపికతో పాటుఖర్చులు, పోల్ మేనేజ్మెంట్ విషయంలో ఆ పార్టీలో స్పష్టత లేదనే ప్రచారం జరుగుతోంది. కేవలం మెదక్ ఎంపి రఘునందన్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ పరిధిలో కొన్ని పంచాయతీలతో పాటు పలు అసెంబ్లీలోని పంచాయతీ లలో రఘునందన్ రావు ప్రత్యేక దృష్టి సారించారు.

**కాంగ్రెస్ ఎజెండా ఇలా..**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లవుతున్న నేపథ్యంలో జరుగుతున్న ఎన్నికలు కావటంలో ఆ పార్టీ ప్రజాతీర్పును తమకు అనుకూలంగా వచ్చేలా ప్రయత్నాలు చేస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఫ్రీ ఫ్రీ విద్యుత్ తదితర సంక్షేమ పథకాలతో తమను ప్రజలు ఆదరిస్తారనే ఆశతో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నాయి. సన్న బియ్యం, సన్న వడ్లకురూ.500 సబ్సిడీ కూడా ఓట్లు రాలుస్తాయనే ధీమాతో కాంగ్రెస్ ఉంది. అన్నింటికి మించి ఇందిరమ్మ చీర కానుక పల్లెపోరులో మహిళలు మద్దతుగా నిలుస్తారని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. ఇక ప్రతిపక్షాలు ప్రధానంగా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ను ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. కామారెడ్డి డిక్లరేషన్లో 42శాతం రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ ను నిలదీస్తున్నాయి. ఇటీవల సభల్లో కేటీఆర్ బీసీ రిజర్వే షన్లపై కాంగ్రెస్ మోసం చేశారని ధ్వజమె పరు కాంగ్రెస్ మోసం చేశారని 12శాతం అని హామీ ఇచ్చి, కనీసం 17శాతం కూడా రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వటం లేదని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

**పంచాయతీ పోరు ఎంతో కీలకం..**

గ్రామ పంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారగా,బీఆర్ఎస్ కు జీవన్మరణ సమస్యగా మారాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల కావస్తున్న క్రమంలో జరుగుతున్న ఎన్నికలు కావటంతో గెలుపు ఆ పార్టీకి ప్రతిష్టాత్మకంగా మా రింది. ప్రభుత్వం, ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలు ఇచ్చే తీర్పుగా భావించే అవకా శం ఉంది. దీంతో మెజార్టీ సర్పంచ్ స్థానాలను గెలవటం ఆ పార్టీకి సవాల్ మారింది. బీఆర్ఎస్ కు కూడా స్థానిక ఎన్నికలు జీవన్మరణ సమస్యగానే మా రుతున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల ఓటమి తరువాత వరుసగా వస్తున్న అన్ని ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కొంది. ఉమ్మడి జిల్లాలో బలమైన నేతలు, క్యాడర్ ఉన్నప్పటికి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిని గులాబీ శ్రేణులు జీర్ణించుకోలే కపోతున్నారు.ఇటీవల జరిగిన టీచర్స్, పట్టభదుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి అటు కాం గ్రెస్ ఇటు గులాబీ తమ్ముళ్లను నిరాశకు గురిచేసింది. ఆ తరువాత రాష్ట్రంలో పలుచోట్ల జరిగిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఉప ఎన్నికల్లో వరుస ఓటములు గులాబీని కుంగతీశాయి. దీంతో సర్పంచ్ ఎన్నికల్లో గెలిస్తేనే కేడర్ కారులోనే ప్రయాణించే అవకాశం ఉందని, లేదంటే ప్రత్యామ్నాయం చూసుకునే అవకాశం లేకపోలేదనే ఆందోళన గులాబీ నేతల్లో వ్యక్తం అవుతోంది. సర్పంచ్ ఎన్ని కల్లో గెలుపు ఆ పార్టీకి జీవన్మరణంగా మారిందనే టాక్ వినబడుతోంది. ఇక బీజేపీ గతంలో కూడా గ్రామాల్లో పెద్దగా సర్పంచ్ లను గెలిపించుకున్న దాఖలాలు లేవు. అయితే ఈసారి ఉనికి చాటుకునే ప్రయత్నాలు చేస్తోంది.



# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్



**మెదక్ ప్రతినిధి:నవంబర్ 06(సిరి న్యూస్) :**నేటి సమాజంలో విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ అన్నారు.వెస్లీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమం శుక్రవారం ముగిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగేష్ అతిధులు గా అదనపు ఎస్పీ మహేందర్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. టీచర్లు తరగతి గదులలో బోధిస్తున్నటువంటి విజ్ఞాన శాస్త్రాన్ని వంట పట్టించుకోని బయటి ప్రపంచాన్ని ఆ దృక్పథంతో గమనించి, వారు నేర్చుకున్న శాస్త్రీయ అంశాలను నిజ జీవితానికి అనవయించుకొని, వినూత్నంగా ఆలోచించి కొత్త కొత్త ఆవిష్కరణలకు బీజం వెయ్యాలని సూచించారు. ఈసారి విజేతలుగా నిలువని విద్యార్థులందరూ వచ్చే సంవత్సరం ఇదే కార్యక్రమానికి మరింత మెరుగ్గా ప్రాజెక్టు లు తీసుకొని రావాలని, వచ్చేసారి విజేతలుగా నిలవాలి అని అన్నారు.విజేతలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. పాల్గొన్న విద్యార్థులందరికీ ఆశీస్సులు అందించారు అలాగే ఈ కార్యక్రమ నిర్వహణకు కృషిచేసిన కార్యాలయ సిబ్బందిని వివిధ కమిటీల కన్వీనర్లను కో కన్వీనర్లను మరియు ఉపాధ్యాయ సంఘం బాధ్యులను ఆతిథ్యం ఇచ్చినందుకు వెస్లీ ఉన్నత పాఠశాల సిబ్బందిని యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమం ముగింపు సమావేశం లో మొత్తం 50 మంది విజేతలకు ముఖ్య అతిధి సర్టిఫికెట్ శీల్డులు అందించారు. ఇందులో సైన్స్ ఫెయిర్ 7 సబ్ థీమ్స్ లో జూనియర్, సీనియర్ విభాగాల్లో మొదటి రెండో మూడవ బహుమతులు ఇన్స్పైర్ లో 5 రాష్ట్ర స్థాయి ఎంపికలు, సెమినార్ విభాగం లో మొదటి, రెండెవ మూడవ, టిఎల్ఎం తయారీలో మొదటి, రెండవ బహుమతులు ఉన్నాయి. పాల్గొన్న అందరికి (విద్యార్థులు, గైడ్ టీచర్లు ) పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందచేయ్యటం జరిగింది. మొదటి స్థానం పొందిన విజేతలు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ జిల్లా పరిషత్ ఎల్లయ్య డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు మండల విద్యాధికారులు పాల్గొన్నారు.





# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



### జిల్లా ఎస్పి. డీవీ శ్రీనివాస్ రావు

**కొల్చారం డిసెంబర్ 5 (సిరి న్యూస్) :**కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నామినేషన్c కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో నిబంధనలు అమల్లో ఉంటాయని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో అనవసర గొడవలు, అవాంఛనీయ చర్యలకు పాల్పడే వ్యక్తులపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అభ్యర్థులు మరియు వారి అనుయాయులు ఎన్నికల ప్రవర్తనా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారి వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, కూల్చారం ఎసై హమ్మద్ మోహినొద్దీన్, సిబ్బంది ఉన్నారు.

# సీఎంఆర్ డెలివరీలో మిల్లర్లు నిర్లక్ష్యం వీడాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్

**మెదక్ ప్రతినిధి:నవంబర్05(సిరి న్యూస్) :** కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) డెలివరి ప్రక్రియలో మిల్లర్లు అలసత్వం వీడాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, రైస్మిల్లర్లతో అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మిల్లులవారీగా కేటాయించిన ధాన్యం ఇప్పటివరకు అప్పగించిన బియ్యం వివరాలను తెలుసుకున్నారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ డెలివరి ప్రక్రియను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. రబి (యాసంగి) 2024-25 కొరకు సమర్పించవలసిన సిఎంఆర్ బ్యాలెన్స్ బకాయిల విషయంలో, మెదక్ జిల్లా అధికారుల సమక్షంలో సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోబడ్డాయన్నారు.బకాయిలు ఉన్న మిల్లర్లు తమకు కేటాయించిన రోజు వారీ టార్గెట్లను తప్పనిసరిగా నిర్దిష్టంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.రోజు వారీ లక్ష్యాలను పూర్తి చేయనట్లయితే సంబంధిత మిల్లర్లు డిఫాల్ట్ పరిగణించబడే ఆస్కారం ఉందని, అలాగే వారికి కేటాయించిన ధాన్యాన్ని ఇతర మిల్లులకు బదిలీ చేసే అవకాశం లేకపోలేదన్నారు. అదనంగా, సిఎంఆర్ స్వీకరణకు 2026ఫిబ్రవరి చివరి నాటికీ మాత్రమే అని, ఈ గడువు అనంతరం ఏ విధమైన సిఎంఆర్ స్వీకరణ చేపట్టబడదని అధికారులచే స్పష్టంగా తెలియజేయబడినది. సంబంధిత మిల్లర్లు గడువు ముగిసేలోపు తమ రోజు వారీ టార్గెట్లను యథావిధిగా పూర్తి చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.




# గీతంలో అంతర్జాతీయ సదస్సు

### జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధనపై చర్చ

GITAM
DEEMED TO BE UNIVERSITY

**పటాన్ చెరు, డిసెంబర్ 5, (సిరి న్యూస్):** భారత దేశం లోని ప్రయోగశాల జంతు శాస్త్రవేత్తల సంఘం (ఎల్ఏఎస్ఏ) సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధన' పేరిట అంతర్జాతీయ సదస్సును ఈనెల 19-20 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ 13వ అంతర్జాతీయ ప్రీక్లినికల్ సదస్సుకు ముందురోజు, డిసెంబర్ 18న ఒక కార్యశాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహక కార్యదర్శులు డాక్టర్ జి. సుహాసిన్, డాక్టర్ ఎం.జె. మహేష్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాలలో, ప్రీక్లినికల్ పరిశోధన నాణ్యతను పెంపొందించడానికి, శాస్త్రీయ అధ్యయనాలలో ప్రయోగశాల జంతువుల నైతిక, మానవీయ, బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఎల్ఏఎస్ఏ సభ్యులు, ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, ప్రీక్లినికల్, అనువాద పరిశోధనలో నిమగ్నమైన పరిశోధకులకు శక్తివంతమైన వేదికను అందించడం ఈ సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో వినూత్న పద్ధతుల మార్పిడిని సులభతరం చేయడం తో పాటు ఇటీవలి శాస్త్రీయ పురోగతులను వెల్లడిస్తుందన్నారు. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధికి మద్దతు ఇచ్చే కీలకమైన అంశాలను అందిస్తుందని తెలిపారు. ఈ రెండు రోజుల సదస్సు విద్యా సంస్థలు, పరిశ్రమలు, పరిశోధన సంస్థలు, నియంత్రణ సంస్థల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి, ప్రోత్సహించడమే గాక, వారి మధ్య సహకారాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నిపుణులు, పరిశోధనా పండితులు, పరిశ్రమ నాయకులు అందించే కీలక ఉపన్యాసాలు, సాంకేతిక ప్రదర్శనలు, ముఖాముఖి చర్చలు, పోస్టర్ల ప్రదర్శన ఉంటాయని తెలియజేశారు. ముందుగా నిర్వహించే కార్యశాల, ప్రధాన సమావేశం రెండింటిలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకునే ప్రతినిధులకు ఒకే రిజిస్ట్రేషన్ కిట్ లభిస్తుందన్నారు. ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం కింద పరిమిత సంఖ్యలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో మౌఖిక ప్రదర్శనలకు ఆరు, పోస్టర్ల ప్రదర్శనకు 12 అవార్డులను ఇచ్చి సత్కరిస్తామన్నారు. మరిన్ని వివరాలు, పేర్ల నమోదు కోసం www.lasacon 2025vizag.com, లేక www.lasaindia.com. వెబ్ సైట్లను సందర్శించాలని సూచించారు.

# హిల్ట్ పాలసీతో 2708 ఎకరాలకు ఎసరు




- పటాన్ చెరు పారిశ్రామిక వాడలో భూముల పై అధికార పార్టీ కన్ను

**కె.వి.రవీందర్ (పటాన్చెరు-సిరిన్యూస్)**

హిల్ట్ పాలసీ పేరుతో పటాన్‌చెరు ప్రాంతంలో 1,188 ఎకరాలు, పాశ మైలారం పారిశ్రామిక వాడలో 1,495 ఎకరాలు కలిపి మొత్తం 2,708 ఎకరాల పారిశ్రామిక భూములను హిల్ట్ పేరిట ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగించాలనే ప్రయత్నాలు ప్రారంభం చేశారు. అధికార పార్టీ ఇందు కోసం ప్రతి పాదన లు కూడా సిద్ధం చేస్తోంది. ఈ ప్రయత్నాన్ని బీఆర్ఎస్ నాయకులు నిన్న తమ నిరసన ద్వారా ప్రభుత్వానికి ప్రజలకు తెలియ జేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనా లను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా హిల్ట్ పాలసీని తెచ్చిందని, వారు ఆరోపిస్తున్నారు. ఇది దేశ చరిత్ర లోనే అతిపెద్ద రియల్ ఎస్టేట్ కుంభకోణం అని పేర్కొన్నారు. పటాన్‌చెరు - పాశమైలారం పరిశ్రమ లను తరలిస్తే వేలాది మంది కార్మికులు నిరుద్యో గులు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాలుష్య రహిత పరిశ్రమల పైనా బలవంతపు తరలింపు లకు ప్రభుత్వం సిద్ధమవు తోందని వారు విమర్శించారు. ఈ హిల్ట్ పాలసీ తో వేలాది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం కూడా లేక పోలేదు.

## హిల్ట్ పాలసీ

హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ఫర్మే షన్ (HILT) పాలసీ అనేది తెలంగాణ ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్ (ఓ ఆర్ ఆర్) లోపల ఉన్న పారిశ్రా మిక భూములను మల్టీయూజ్ జోన్లుగా మార్చే, కాలుష్య కారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ అవతలకు తరలించే విధానం. ఇది 2025 లో తీసుకొచ్చిన పాలసీ, దీని ద్వారా మొత్తం 9,292 ఎకరాల పారిశ్రామిక భూములను రియల్ ఎస్టేట్, అపార్ట్‌మెంట్లు వంటి ఉపయోగాలకు మార్చవచ్చు, దీని ద్వారా రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వ వాదన పాలసీ ద్వారా హైదరా బాద్ లో కాలుష్యం తగ్గించి, పరిశ్రమలను ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని తరలిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుంది. ఎస్ ఆర్ రేటు కంటే ఎక్కువ ఫీజు విధించి, ప్రైవేటు లాభాలకు భూములు ధారాదత్తం చేయడం లేదని ప్రతి పక్షాల ఆరోపణ లను ప్రభుత్వం ఖండించింది. గత ప్రభుత్వం ప్రభుత్వ భూములను అడ్డ గోలుగా ప్రైవేటు వారికి ఇచ్చినట్టు పలువురు మంత్రులు ఆరోపించారు.

## ప్రతి పక్షాల ఆరోపణలు

బీఆర్ఎస్, బీజేపీ దీన్ని రూ.5-6 లక్షల కోట్ల భూమి కుంభ కోణంగా చెబుతున్నాయి. పారిశ్రా మిక భూములను రియల్ ఎస్టేట్ కు ధారాదత్తం చేస్తున్నారని ఆయా పార్టీలు ఆరోపిస్తున్నాయి.హిల్ట్ పాలసీలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్ (ఓ ఆర్ ఆర్) లోపలి 22 పారిశ్రామిక ప్రాంతాల్లోని కాలుష్య కారక పరిశ్రమలను ఓ ఆర్ ఫౌండేషన్ అవతలకు తరలించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికా బద్ధం చేసింది, అయితే నిర్దిష్ట తరలింపు ప్రాంతాలు (నిర్దే శిత పార్కులు, ఏరియాలు) గురించి పబ్లిక్ డాక్యుమెంట్ల లో స్పష్టంగా పేర్కొన బడలేదు. ఈ పాలసీ ప్రధానంగా 9,292 ఎకరాల పారిశ్రామిక భూములను మల్టీయూజ్ జోన్లుగా మార్చడం పై దృష్టి పెట్టి, తరలింపు వివరాలు ఇంకా పూర్తిగా వెల్లడించ లేదు.




## ప్రభావిత పారిశ్రామిక ప్రాంతాలు

హిల్ట్ పాలసీ కవర్ చేసే 22 ఇండస్ట్రియల్ ఏరియాల్లో కొన్ని కీలక ప్రాంతాలు ఇలా ఉన్నాయి: కాటేదాన్ నుంచి సంత్ నగర్ వరకు విస్తరించిన పారిశ్రామిక భూములు,

ఇతర ప్రాంతాలు: బాలానగర్, జీడిమెట్ల, మోహన్‌గర్, సంత్ నగర్ వంటివి (సుమారు 4,740 ఎకరాలు ప్లాటెడ్ భూములు). ఈ ప్రాంతాల్లోని సుమారు 5,000 పరిశ్రమలను తర లించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది, కానీ ఖచ్చితమైన తరలింపు డెస్టినేషన్లు పేర్కొన బడలేదు.

## తరలింపు లక్ష్యాలు

పరిశ్రమలు ఓ ఆర్ ఆర్ వెలుపలకు మాత్రమే తరలించ బడతాయని, ఆంధ్రప్రదేశ్ లేదా వేరే రాష్ట్రాలకు కాదని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ, నిర్దిష్ట పార్కు లు లేదా భూముల వివరాలు ఇంకా రిలీజ్ విడుదల చేయలేదు. కొత్త పరిశ్రమలకు 4 సంవత్సరాల సమయం ఇవ్వాలని, ఖాళీ భూములను రియల్ ఎస్టేట్ కు మార్చడం వల్ల 50,000 ఉద్యోగాలు ప్రభావిత మవుతాయని ప్రతిప క్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరిన్ని వివరా లకు అధికారిక జీఓ లు లేదా పరిశ్రమల శాఖ అప్ డేట్లు చూడాల్సిన అవసరం ఉంది.

## ఫ్లాష్ ఫ్లాష్...

శుక్రవారం ఈ పాలసీ పై ఇద్దరు వ్యక్తులు హై కోర్టు లో పిల్ దాఖలు చేశారు. పర్యావరణ వేత్త పురుషోత్తం, కే ఏ పాల్ లు వేర్వేరుగా కేసు లు దాఖలు చేశారు. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ ఈ నెల 29 వ తేదీకి కేసు వాయిదా వేసింది.

# మీ ఇంటి బిడ్డగా అభివృద్ధికై మీ ముందుకు

- నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభి వృద్ధిలో ముందంజలో ఉంచుతా
- రోళ్ళపాడు బిఆర్ఎస్ అభ్యర్థి పవిత్ర గోవర్ధన్

<

**అందోల్ డిసెంబర్ 5 (సిరిన్యూస్) :**అందోల్ మండల్ రోళ్ళపాడు ఎన్నికలలో ముఖ్యమైన ఎన్ని కలంటే గ్రామపంచాయతీ ఎన్నికలే రాష్ట్రానికి గుండెకాయ లాంటివని చెప్పుకోవచ్చు. రాష్ట్రానికి సీఎం ఎలాగో.. పల్లె పల్లె గ్రామాలకు సర్పంచులు సీఎంలే.వారు చెప్పిందే వేదం అని చెప్పుకోక తప్పదు. సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం దాటిన ఎన్నికలు జరగడంలో ఆలస్యం జరుగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఉన్నత న్యాయస్థానాలు తీర్పునివ్వడంతో గ్రామపంచా యతీ సమర పోరు మొదలైంది . స్థానిక ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డగా నీ ముందుకు వస్తున్న యువతకు అవకాశం ఇవ్వాలనీ ఆమె అన్నారు. ఆందోల్ నియోజకవర్గం మండలం లో ఉన్న రోళ్ళపాడు గ్రామంలో పిట్ల పవిత్ర గోవర్దన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పిట్ల పవిత్ర గోవర్ధన్ బరిలో నిలిచారు. ఈ గ్రామంలో గులాబీ దళం నుండి బరిలోకి దిగిన పిట్ల పవిత్ర గోవర్ధన్ ఆశీర్వ దిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ఆమె అన్నారు.





# అన్నదాన సత్రానికి శంకుస్థాపన చేసిన చైర్మన్ సుధాకర్ యాదవ్

- మూడు లక్షల వ్యయంతో చేపట్టనున్న అన్నదాన సత్రం విస్తరణ

**అమీన్ పూర్, డిసెంబర్ 5 (సిరి న్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధి లోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థాన ప్రాంగణంలో అన్నదాన సత్రం విస్తరణ కార్యక్రమానికి చైర్మన్ సుధాకర్ యాదవ్ పాలక మండలి సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ అన్నదాన సత్రం విస్తరణ పనులకు మొత్తం మూడు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని దీనిలో భాగంగా తిరుమల ఆసుపత్రి ఎండి తిరుపతిరావు లక్ష యాభై వేలు రూపాయలు విరాళంగా అందించారని, ఆలయ కమిటీ తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, మిగిలిన వ్యయాన్ని భక్తులు దాతలు ద్వారా విరాల రూపంలో సమకూర్చి పనులు చేపట్టుతున్నామని తెలిపారు, దేవస్థాన అభివృద్ధికి భక్తులు విరివిగా విరాళాలు అందించి ఆ మల్లికార్జున స్వామి కృపా కటాక్షాలకు పాత్రులు కాగలరని, ఆలయం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు, భక్తులకు మరింత మెరుగైన సదుపాయాలు అందించడమే తమ ధ్యేయమని సుధాకర్ యాదవ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవాదాయ శాఖ, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- బర్దిపూర్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి శ్రీశైలం



**అల్లాదుర్గం డిసెంబర్ 5 (సిరిన్యూస్) :** స్థానిక సమర పోరు జోరుగా కొనసాగుతోంది. ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండలం బర్దిపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగాశ్రీశైలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా సాయి బాబా బరిలో నిలిచి హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కానీ ఆ పల్లె గ్రామంలో ఎవరి నోట విన్న గుసగుసల మాటలు మాత్రం గులాబీ దళం వైపే మొగ్గు చూపుతున్నట్లు స్పష్టంగా చెప్పక తప్పదు. ముస్లాపూర్, సర్పంచ్ అభ్యర్థులుగా బిఆర్ఎస్ పీఠం ఎక్కే అవకాశం ఉందని పలువురు నోట వినిపిస్తున్న మాట అని చెప్పవచ్చు

## మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన శుభాకాంక్షలు

- కుమ్మరి అనుసుజా లింగమయ్య



**పుల్కల్ డిసెంబర్ 5 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం లో పుల్కల్ మండల్ పెద్ద రెడ్డిపేట గ్రామ సర్పంచ్ బరిలో ఉన్న కుమ్మరి అనసూజ లింగమయ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి స్వగృహంలో కలిసి శాలువా తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాడు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన శుభాకాంక్షలు

- మంత్రికి జన్మదిన కానుకగా ఫోటో ప్రేమ్ అందజేత
- కాలాలి పూజా రమేష్ గౌడ్



**ఆందోల్ డిసెంబర్ 5 (సిరిన్యూస్) :** అందోల్ మండల్ డాకుర్ గ్రామ మాజీ సర్పంచ్ పూజా రమేష్ గౌడ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి స్వగృహంలో కలిసి శాలువా తో సన్మానించి, ఫోటో ఫ్రేమ్ ను మంత్రికి అందజేసీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# భక్తి కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

- పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్





**పటాన్ చెరు, డిసెంబర్ 5, (సిరి న్యూస్) :** భక్తి కార్య క్రమాల తో మానసిక ప్రశాంతత చేకూరుతుందని పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఘణ పురం గ్రామంలో రాజమణి - శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం నాడు నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి 9 వ మహా పడి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అయ్యప్ప స్వామి పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఇంకా మాజీ ఎం పీ టి సీ చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ యువత నాయకులు ప్రుధ్వీరాజ్, సాయి చందర్ రెడ్డి, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కుమార్ గౌడ్, నర్రా బిక్షపతి, దేవరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## శివానంద ఆశ్రమంలో ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు

- పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడెల్లి రవీందర్





**అమీన్ పూర్, డిసెంబర్ 5, (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మునిసిపల్ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ శివానంద ఆశ్రమంలో 21వ దత్త జయంతి ఉత్సవాలు ఘనంగ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడెల్లి రవీందర్ హాజరయ్యి స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు, ఆశ్రమ నిర్వాహకులు నాగరాజు, ప్రసాద్, భీమరాజు విద్యాసాగర్ కలిసి ఆడెల్లి రవీందర్ ను ఘనంగ సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ స్వామీజీ ఆశ్రమంలో అనేక దైవ కార్యక్రమాలు నిరంతరం జరుగుతుండడం సంతోషించదగ్గ విషయం అని, ఆలయ అభివృద్ధికి దైవ కార్యక్రమాలకు తన వంతు కృషి సహాయం ఎప్పుడూ ఉంటాయని తెలిపారు, భక్తులు ప్రతి ఒక్క పూజా కార్యక్రమాలు నిరంతరం విజయవంతంగా కొనసాగిస్తున్నందుకు వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# తిమ్మారెడ్డిపల్లి బీఆర్ఎస్ 6వ వార్డు అభ్యర్థిగా లిఖిత నామినేషన్

- తిమ్మారెడ్డిపల్లి గ్రామ 6వ వార్డుకు నామినేషన్ దాఖలు



**గజ్వేల్ డిసెంబర్ 05 (సిరి న్యూస్) :** భారత రాష్ట్ర సమితి బల పరచిన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి సర్పంచి అభ్యర్థి బుర్గోజు జగన్ ఆధ్వర్యంలో గ్రామ 6వ వార్డు కు సంబంధించి పోతుగంటి లిఖిత నామినేషన్ దాఖలు చేశారు, శుక్రవారం కొండపాక మండల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం

- పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్



**అమీన్ పూర్, డిసెంబర్ 5, (సిరి న్యూస్) :** గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి యాదగిరి యాదవ్ ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజల్లో అపారమైన మద్దతును సమీకరించేందుకు పార్టీ నాయకులతో కలిసి ఐలాపూర్ మాణిక్ యాదవ్ విస్తృతంగ ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా మాణిక్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం మా ధ్యేయం అని తెలిపారు, గ్రామ ప్రజల సమస్యలను విని పించుకొని వాటి పరిష్కారానికి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొస్తున్న సంకల్పబలం అభివృద్ధి దిశను ఓటర్లకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి యాదగిరి యాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, రాజేష్, రామకృష్ణ,



మరియు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# పల్లెల్లో జోరుగా గ్రామపంచాయతీ సమర పోరు



**అల్లాదుర్గం డిసెంబర్ 5 (సిరిన్యూస్) :** గ్రామపంచాయతీ పల్లెపోరులో భాగంగా ఎన్నికల ప్రచారం హోరాహోరీగా జరుగుతుంది. మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సయ్యద్ అభేద బేగం, సంగమేశ్వర్ గౌడ్ లు బరిలో నిలిచారు. మొదటి విడత ఈనెల 11వ తేదీ ఎన్నికలు పోలింగ్ ఉండడంతో ఎన్నికల ప్రచారం ఇంటింటా జోరుగా కొనసాగుతుంది. బరిలో నిలిచిన ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు మాట్లాడుతూ. మాకు మంత్రి గ్రామస్తుల మద్దతు ఉందని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలుపు నాదంటే నాదే అనే ధీమాను సైతం వ్యక్తం చేశారు. సర్పంచ్ గా గెలుపొందితే ఈ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతామని అన్నారు. గ్రామంలో మరింకెన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- పాల్గొన్న బీఆర్ఎస్ ఇన్చార్జి ఆదర్శ్ రెడ్డి



**అమీన్ పూర్, డిసెంబర్ 5, (సిరి న్యూస్) :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ గ్రామంలో కృష్ణ కాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిదవ మహా పడిపూజ కార్యక్రమంలో పటాన్ చేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొని స్వామివారికి అభిషేకాలు, ఊరేగింపు, మహాపడి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడిపూజ జరుగుతున్న ప్రాంతంలో శాంతి సామరస్యం సౌభ్రాతృత్యాలు మరింత విస్తరిస్తాయని, స్వామివారి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో పటాన్ చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీటీసీ



చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ యువత నాయకులు పృథ్వీరాజ్, మాణిక్ యాదవ్, సాయి చందర్ రెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కుమార్ గౌడ్, నర్ర బిక్షపతి, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు..

# తండ్రి, కూతుర్లు పుట్టినరోజు శుభాకాంక్షలు

- ఆసుపత్రిలో రోగులకు పండ్లు చీరలు పంపిణీ
- జోగిపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు మంజుల





**అందోల్ డిసెంబర్ 5 (సిరిన్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తన కూతురు త్రిష ల ఇద్దరి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం జోగిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు మంజుల వారి జన్మదినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు చీరలు, పండ్లను పంపిణీ చేశారు. తండ్రి కూతుళ్ళ పుట్టినరోజు వేడుక సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దేవి రెండు సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో భాగంగా ప్రభుత్వం అభివృద్ధి కోసం దిశగా ఎన్నో పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు.

# పల్లె శ్రీశైలం యాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించుకుందాం



**పటాన్ చెరు, డిసెంబర్ 5 (సిరిన్యూస్)** :మండల పరిధిలోని నందిగామ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది, ఈనెల 11వ తేదీ ఎన్నికలు పోలింగ్ ఉండడంతో ఎన్నికల ప్రచారం ఇంటింట జోరుగా కొనసాగుతుంది, బిఆర్ఎస్ పార్టీ హయాంలోని నందిగామ గ్రామం అభివృద్ధికి నోచుకుందని పార్టీ బలపరిచిన అభ్యర్థి పల్లె శ్రీశైలం యాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించుకుందాం అని గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో ఒక్కటై ఇంటింటి ప్రచారం నిర్వహించారు, అనుభవజ్ఞుడు రెండు దఫాలుగ గ్రామానికి ఉప సర్పంచిగా సేవలందించిన పల్లె శ్రీశైలం యాదవ్ గ్రామ ప్రజలకు ఏ సమయంలోనైనా ఏ ఆపద వచ్చిన అన్నా అంటే నేనున్నా అనే ధైర్యం నింపి సహాయం చేసే వ్యక్తి శ్రీశైలం యాదవ్ అని, గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమ పథ



కాలను ప్రజలకు వివరిస్తూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్న శ్రీశైలం యాదవ్ కు తోడుగా ఉండి లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

# దివ్యాంగులను సీఎం గుర్తు చేయకపోవడం విడ్డురం

- కనీసం శుభాకాంక్షలు తెలుపని వైనం

**గజ్వేల్ డిసెంబర్ 05 (సిరి న్యూస్) :** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 3న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ సభలో వికలాంగులను విస్మరించడం విడ్డూరమని, కనీసం శుభాకాంక్షలు కూడా తెలుపకపోవడం పట్ల వికలాంగులపై సీఎంకు ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో వికలాంగులకు విలువ లేకుండా పోయిందని అన్నారు. . వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల పట్ల కక్ష్య సాదింపు చర్యలు చేపడితే వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత అధికారంలో ఉన్న పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. వికలాంగులపై కక్ష సాధింపు చర్యను విడనాడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు గొడుగు స్వరూప జిల్లా ఉపాధ్యక్షులు చామకూర సంజు జిల్లా సహాయ కార్యదర్శి మెట్ల నర్సయ్య టౌన్ ప్రెసిడెంట్ కీర్తి సురేష్ రూరల్ మండల్ అధ్యక్షులు రేణిగుంట సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నిక కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు





**కొల్చారం డిసెంబర్ 5 (సిరి న్యూస్) :** కొల్చారం మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ను శుక్రవారం పరిశీలించారు. ఎన్నికలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వికరణ కేంద్రాలను పరిశీలించారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. అవసరమైన వారికి హెల్ప్ డెస్క్ ద్వార సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కలిపించాలన్నారు. వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. ఆమె వెంట సంబంధిత అధికారులు , తదితరులు ఉన్నారు.

# 36 లక్షల నగదు స్వాధీనం



**తూప్రాన్ డిసెంబర్ 5 సిరీ న్యూస్) :**<గ్రామ పంచాయతీ ఎన్నికల లో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎం సి సి అమలులో ఉన్న నేపథ్యంలో తూప్రాన్ డివిజన్ పరిధిలో శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన ఎఫ్ ఎస్ టి స్పెషల్ టీం తనిఖీలలో భాగంగా తూప్రాన్ మనోహరాబాద్ చేగుంట మూడు మండలాలలో ఎలాంటి ఆధారాలు పత్రాలు లేకుండా తరలిస్తున్న మొత్తం దాదాపు రూ.36 లక్షల నగదు స్వాధీనం చేయబడింది అని తెలిపారు.. అలాగే ఈ రోజు తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయం లో ఆర్ ఒ మరియు ఎస్ ఆర్ ఓ లతో సమావేశం నిర్వహించి జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు పోలింగ్ మెటీరియల్ భద్రత పోలీసు బందోబస్తు రిసీవింగ్ డిస్పాచ్ సెంటర్ల నిర్వహణ పై వివరించారు అధికారులు ఎం సి సి నిబంధనలు ఖచ్చితంగా పాటించి ఎలాంటి ఉల్లంఘనలకు అవకాశం ఇవ్వకుండా చూడాలని ఆదేశించారు.. పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలు క్యూలైన్ మేనేజ్మెంట్ సహాయక డెస్కులు వృద్ధులు దివ్యాంగులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేటట్టు చూడాలని ఆదేశించారు.. ఎన్నికలు శాంతియుతంగా పారదర్శకంగా జరిగేందుకు అధికారులు సమన్వయం తో పనిచేయాలని, ఓటర్లు ఎలాంటి ఒత్తిడులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వాతావరణం కల్పించడం తమ ప్రధాన బాధ్యత అని తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు సమావేశంలో పాల్గొన్న అధికారులు తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఎంపీడీవో శాలిక సంబంధిత అధికారులు

# మానేపల్లి గ్రామ అభివృద్ధికి తోడ్పడండి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి



**వెల్దుర్తి , డిసెంబర్ 05,( సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి నాయకత్వంలో శుక్రవారం అందులపల్లి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పట్ల నిజమైన నిబద్ధతతోనే సర్పంచ్ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నాను. ప్రజలు ఆశించిన గ్రామ శుభ్రత, తాగునీటి సమస్యల పరిష్కారం, అంతర్గత రహదారుల మెరుగుదల, విద్యుత్ సదుపాయాల బలోపేతం, యువత అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తాను. అవకాశం ఇస్తే మానేపల్లిని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తాను" అని తెలిపారు. జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస్ గ్రామానికి నిజాయితీగా సేవ చేయగల నాయకుడు. గ్రామ ప్రజల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేసే వ్యక్తి. శ్రీనివాస్‌ను విజయవంతం చేసి మానేపల్లి పురోగతికి అందరూ తోడ్పడాలి" అని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.

# తండ్రి కొడుకులు మధ్య నామినేషన్ల పంచాయతీ



**వెల్దుర్తి, డిసెంబర్ 05,(సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలంలోని శంషా రెడ్డి పల్లి తండా గ్రామపంచాయతీ స్థానం ఎస్టీ జనరల్ రిజర్వు కాగా ఆ గ్రామం నుంచి ఒక్కరే సర్పంచ్ స్థానానికి బానోత్ గణేష్ నామినేషన్ దాఖలు చేశారు. చివరి క్షణంలో గణేష్ పై తన తనయుడు బాణావత్ వినోద్ తన తండ్రి పైనే నామినేషన్ వేసేందుకు రాగా తండావాసులు ఏకగ్రీవం చేసుకుందామని వారించారు. వినోద్ తను వినను అని పోటీలో ఉంటానని నామినేషన్ పత్రాలతో ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోకి వెళ్ళగా అక్కడే ఉన్న గిరిజనులు ఆయనను నామినేషన్ వేయవద్దని అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. అప్పటికీ అక్కడ ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. మనస్థాపానికి గురైన వినోద్ పత్రాలను చించి వేసి ఆరు బయటకు వచ్చారు. హిందుత్వంలో వచ్చిన అన్న ఆయన కూడా అన్న తర్వాత గ్రామస్తులు నచ్చ చెప్పడంతో అక్కడిహిందుత్వంలో వచ్చిన అన్న ఆయన కూడా అన్న తర్వాత గ్రామస్తులు నచ్చ చెప్పడంతో అక్కడి నుండి వినోద్ వెళ్లి పోయారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**తూప్రాన్ డిసెంబర్ 5 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని బైపాస్ లో ఉన్న దారువాల బార్ లో పనిచేస్తున్న వ్యక్తి పని ముగించుకుని ఉదయం ఇంటికి వెళ్లే సమయంలో బైపాస్ లో ఉన్న 5 హనుమాన్ టెంపుల్ వద్ద గుర్తుతెలియని వాహ నం ఢీకొని తలకు తీవ్ర గాయం కావడంతో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను చనిపోయారని డాక్టర్లు నిర్ధారించారు మృతుని కుమారుడు కర్రే యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం అతనిది సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం అనంతగిరిపల్లి గ్రామమని గత ఐదు నెలల నుండి ఇక్కడే పని చేస్తున్నాడని తెలిపాడు అతని తండ్రి పేరు కర్రె మైసయ్యా అని తెలిపాడు తన తండ్రి చనిపోవడానికి కారణమైన వాహనాన్ని గుర్తించి డ్రైవర్ పై తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు

# హకీంపేట సర్పంచ్ అభ్యర్థిగా మొగిలిగుండ్ల రజిని ప్రభాకర్





**మసాయిపెట్ డిసెంబర్ 5. సిరి న్యూస్):** మసాయిపేట మండలం లో శుక్రవారం మండల కేంద్రంలోని హక్కింపేట గ్రామానికి చెందిన మొగిలిగుండ్ల రజిని ప్రభాకర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మొగిలిగుండ్ల రజిని ప్రభాకర్ మాట్లాడుతూ సర్పంచిగా హకీంపేట్ ప్రజల ఆశీస్సులతో హకీంపేట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో ముందు తీసుకు వస్తానని గ్రామ యువతకు మంచి భవిత అందిస్తారని తెలిపారు. హకీంపేట శివారులో తొందర్లో ఏర్పడే పరిశ్రమలలో స్థానికంగా అందరికీ అవకాశాలు కల్పిస్తానని సర్పంచ్ అభ్యర్థి మొగిలిగుండ్ల రజిని ప్రభాకర్ తెలిపారు. ప్రజల కోసం సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చానని ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వచ్చానని ప్రజల నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తారని తెలిపారు.



# వైభవంగా పల్లకి సేవ పల్లకి సేవ

- ఆకట్టుకున్న నృత్యాలు
- స్వాగతం పలికిన మహిళ భక్తులు





**ఝరాసంగం డిసెంబర్ 5 సిరి న్యూస్)** :ఝురా సంగం మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం లో శుక్రవారం ఉదయం దత్తాత్రేయ స్వామివారి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఉదయం 11:20 నిమిషాలకు ప్రారంభమైన పల్లకి సేవ మధ్యాహ్నం 3 గంటల వరకు శోభాయాత్ర కొనసాగింది. బర్దిపూర్, పరిస రాల కు చెందిన మహిళా భక్తులు నిండు కలశములతో పల్లకి సేవకు స్వాగతం పలికారు. పల్లకి సేవకు దత్తాత్రేయ స్వామి వారికి దర్శించుకుని మొక్కులు చెల్లించుకు న్నారు. భజన సంకీర్తనలు,మంగళ వాయిద్యాల మధ్య సాగిన పల్లకి సేవ కార్య క్రమంలో కర్ణాటక చాంగులేర్ కు చెందిన కళాకారులు చేసిన దండకాలు, ఖడ్గాలు, భజన కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి.. శుక్రవారం 11 వరకు భజన సంకీర్తనలు కొనసాగాయి. కర్ణాటక బీదర్ కు చెందిన విద్యార్థులు నృత్యాలు భక్తులను మంత్రము గ్ధులు చేశాయి. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్, గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్,బి, కృష్ణ ,కోట శ్రీనివాస్, దత్తు స్వామి, నాగన్న పాటిల్, కోట ఆశన్న, బోయిని ఎల్లన్న, వడ్ల సంగమేశ్వర్, న్యాల కాంటి దత్తు, తగు ఏర్పాట్లు చేశారు. వైదిక పాఠశాల విద్యార్థులు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన శుభాకాంక్షలు



**ఆందోల్ డిసెంబర్ 5 (సిరిన్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 6వార్డ్ చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు తుడుం అశోక్ మంత్రి దామోదర్ రాజన ర్సింహ సంగారెడ్డి స్వగృహంలో కలిసి శాలువా తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాడు.

# హనుమాన్ మందిరంలో డోలారోహణం



**సదాశివపేట. డిసెంబర్ 5. (సిరి న్యూస్) :** దత్త జన్మదినోత్సవం సందర్భంగా లోపల కోట హనుమాన్ మందిరంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి డోలరోహణం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా లోపలి కోట మహిళలు దత్తాత్రేయుని చిత్రపటాన్ని తొట్టెలలో వేసి భక్తి పాటలతో డోలారోహణం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పోల నిర్మల, మధ్యల లక్ష్మి, మాధవి, లావణ్య, సుమిత్ర, రాధాబాయి, రోజా, సువర్ణ, అనసూయ, సోలాపురం అంజలి, గున్నాల వీణ లోపలి కోట మహిళలు తదితరులు పాల్గొన్నారు.



- నన్ను ఆశీర్వదించండి
- నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతా
- యువతకు నిరుద్యోగులకు ఉపాధి కోసం కృషి
- ముస్లాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి పడిగే జ్యోతి

## అభివృద్ధికై మీ ఇంటి బిడ్డగా
# మీ ముందుకు వస్తున్న

**అల్లాదుర్గ్ డిసెంబర్ 5 ( సిరిన్యూస్)** : అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్ మండలంలో ఉన్న ముస్లాపూర్ గ్రామంలో ఎన్నికలలో ముఖ్యమైన ఎన్ని కలంటే గ్రామపంచాయతీ ఎన్నికలే రాష్ట్రానికి గుండెకాయ లాంటివని చెప్పు కోవచ్చు. రాష్ట్రానికి సీఎం ఎలాగో. పల్లె పల్లె గ్రామాలకు సర్పంచులు సీఎంలే .వారు చెప్పిందే వేదం అని చెప్పుకోక తప్పదు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం దాటిన ఎన్నికలు జరగ డంలో ఆలస్యం జరుగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఉన్నత న్యాయస్థానాలు తీర్పు నివ్వడంతో గ్రామపంచాయతీ సమర పోరు ప్రారంభమై ఎన్నికల దశకు చేరుకుంది. స్థానిక ఎన్నికల్లో విద్యావం తులకు యువతకు అవకాశం ఇవ్వాలనే వాదనలు గట్టిగా వినిపించాయి. ఇదే కోవాలో మెదక్ జిల్లా ఆందోల్ నియోజక వర్గం అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామంలో విద్యావంతురాలైన పడిగే జ్యోతి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీగా డప్పు బాలమ్మ ఉన్నారు. ముస్లాపూర్ గ్రామంలో గులాబీ దళం గుబాలిస్తుంది. ఈ గ్రామంలో గులాబీ దళం నుండి బరిలోకి దిగిన విద్యావంతురాలు పడిగె జ్యోతి శుక్రవారం ఇంటింటా తన ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో చదువుకున్న విద్యార్థులు నిరు ద్యోగులుగా ఉన్నారని ప్రజలందరూ నన్ను ఆదరించి ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపిస్తే నిరుద్యోగ సమస్యతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రి, జిల్లా సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి గ్రామ అభివృద్ధికి రావాల్సిన నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ వంత గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆమె తోపాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యక ర్తలు, గ్రామస్తులు ఉన్నారు.



# మాణిక్ ప్రభు రథోత్సవం



**సదాశివపేట. డిసెంబర్ 5. (సిరి న్యూస్) :** శ్రీ మాణిక్ ప్రభు మందిరం ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గురు చరిత్ర సప్తాహము సమాప్తము, అనంతరం గోపాల కాల శ్రీ మాణిక్ ప్రభు రథోత్సవం అవబృత స్నానము మహా ప్రసాద వినియోగం నిర్వహించబడింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిదానందం, ఓడెల మాణిక్ రావు, వాదోని చంద్రశేఖర్, విజయకుమార్, సుధాకర్ రెడ్డి, కృష్ణ, మనోహర్, శ్రీధర్, ప్రభు, రఘు, వెంకటేశం, రాములు, ప్రభు, కృష్ణ పంతులు, వైద్యం పవన్, మురళి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కాళ్లకల్ లో కాంగ్రెస్ చరిత్రను తిరగ రాయాలి

▪ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**మనోహరాబాద్, డిసెంబర్ 5. సిరి న్యూస్) :** కాళ్ళ కల్ గ్రామంలో ఓటర్లు కాంగ్రెస్ చరిత్రను తిరగరాయాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి కోరారు. శుక్రవారం ఆయన గ్రామానికి వచ్చి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పురం మౌనిక రవీందర్ కుమార్ ముదిరాజ్ కు మద్దతుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రచారం చేపట్టారు. కాలకల్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న మౌనికకు ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో సర్పంచిగా గెలిపించాలని కోరారు. గడిచిన ఐదు సంవత్సరాల పాటు మండల పరిషత్ అధ్యక్షురాలిగా మండల ప్రజలకు సేవలు అందించి పలు గ్రామాల అభివృద్ధికి పాటుపడిన ఘనత మౌనికదని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆమెను ప్రజలు గెలిపిస్తే గ్రామంలోని మరింత అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతాయని గుర్తు చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. దీంతో పలు పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు వర్గంటి మల్లారెడ్డి తోపాటు పలువురు కార్యకర్తలు నర్సారెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ ప్రచారంలో గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సజావుగా నామినేషన్ ప్రక్రియ

▪ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ భారతి లక్పతి



**కౌడిపల్లి డిసెంబర్ 5 ( సిరి న్యూస్) :** నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్ అన్నారు. శుక్రవారం కౌడిపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ని శుక్రవారం పరిశీలించారు.. ఇప్పటివరకు వచ్చిన నామినేషన్ వివరాలు, , టి పోల్ ఎంట్రీ ప్రక్రియ ని పరిశీలించి... ఎన్నికల విధులకు సంబందించిన శిక్షణ కార్యక్రమాలు పూర్తి అయ్యాయా అని అధికారులను అబ్సవర్ అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ప్రక్రియ సాఫిగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు.. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ శ్రీనివాస్,నర్సాపూర్ సి ఐ జాన్ రెడ్డి, ఎస్ ఐ మురళి,సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ల చివరి దశ పరిశీలన

**వెల్దుర్తి, డిసెంబర్ 05 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల కేంద్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్‌ల చివరి దశను తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి శుక్రవారం సమీక్షించారు. మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యులుగా బరిలో దిగుతున్న అభ్యర్థుల నామినేషన్ పత్రాలను అధికార బృందం సమగ్రంగా పరిశీలించి, అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంలో ఆర్డీవో జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ, నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ నేటితో ముగుస్తుందని, రేపు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించే రోజుగా నిర్ణయించామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, న్యాయంగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు ప్రతి అభ్యర్థి, ప్రతి ఓటరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణా, డబ్బు పంపిణీ, మద్యం సరఫరా వంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టేందుకు ప్రత్యేక దళాలు ఇప్పటికే క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాయని తెలిపారు. 50 వేల రూపాయలకు మించిన నగదు లేదా అనుమానాస్పద మద్యం రవాణా జరిగినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఉమాదేవి, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ తదితర అధికారులు పాల్గొన్నారు.





# సొంతూరు పై కొత్త ప్రేమలు





**చేగుంట డిసెంబర్ 05,సిరి న్యూస్) :** చేగుంట మండలం ఉన్న పలు గ్రామంలో ఏళ్లు గడిచినా గుర్తుకురాని పల్లెటూరి, స్థానిక ఎన్నికల నేపథ్యంలో హడావుడిగా, గుళ్ళు గోపురాలకు, ప్రధాన వీధుల్లో గుంతలలో మట్టితో నింపి ప్రజల ఆకర్షితుల కై నానా ఖండాలు పడుతున్నారు,మండల పరిదిలోని అనంతసాగర్ గ్రామం గత 15 సంవత్సరాలలో అభివృద్ధికి నోచుకోలేదు, ఈ స్థానిక ఎన్నికల నేపథ్యంలో గత పాలకులు ఇటుక పై ఇటిక పెట్టి వదిలేస్తే, అధికారం రాకముందుకే ప్రజల దృష్టిలో పలు ఆకర్షణ సేవ పనులు చేస్తూ,ముప్పు కోసం ప్రయత్నం చేస్తున్నారు.. గ్రామంలో మూడు సంవత్సరాలుగా శివాజీ విగ్రహానికి నోచుకోని గ్రామం ఇప్పుడు కొత్తగా విగ్రహాన్ని ఏర్పాటు చేసారు, ఎప్పుడూ లేని ప్రేమ ఇప్పుడే ఎందుకు పుట్టిందో తెలియకపోవడం వింతగా ఉందన్న గ్రామస్తులు.

# డబ్బుతో కాదు... అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా



**మనోహరాబాద్, డిసెంబర్ 5. సిరి న్యూస్) :** మా వద్ద డబ్బు లేదు... తనను సర్పంచ్ గా గెలిపిస్తే డబ్బు కాదు ముఖ్యం... అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని బిజెపి పార్టీ మద్దతుతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న నత్తి అనిత కరాటే మల్లేష్ ముదిరాజ్ ఓటర్లను వేడుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా గత రెండు రోజుల నుండి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తన భర్త కరాటే మల్లేష్ గత 20 సంవత్సరాల నుండి గ్రామంలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ ఇస్తూ ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తున్నారని ఆమె వివరిస్తున్నారు. ఈ ఎన్నికల్లో తాము డబ్బుతో పోటీ పడలేదని, అభివృద్ధి కోసం పోటీ పడుతున్నానని వివరించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహాయ, సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపడతామని వివరించారు.

# వడియారం చెరువును సందర్శించిన జిల్లా అటవీశాఖ




**చేగుంట డిసెంబర్ 05సిరి న్యూస్) :** చేగుంట మండలం వడియారం పెద్ద చెరువును జిల్లా అటవీశాఖాధికారి జోజో సందర్శించారు. చేగుంట మండలం వడియారం చెరువులో రెండు మొసళ్లు సంచరిస్తున్న విషయం తెలిసిందే. మొసళ్లు చెరువులో ఉండడంతో, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తుల ఆందోళన నేపథ్యంలో శుక్రవారం జిల్లా అటవీ శాఖ అధికారి జోజో మొసళ్లు ఉన్న చెరువును పరిశీలించారు. మొసళ్ళను త్వరలోనే పట్టుకుంటామని తెలియజేశారు, ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిరణ్ కుమార్, బీట్ ఆఫీసర్ రవి, గ్రామస్తులు రమేష్, సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.